క్లుప్తంగా

వాహనం ఢీకొని యువకుడికి గాయాలు

గిద్దలూరు రూరల్: టాటా ఏస్ వాహనం ఢీకొని యువకుడికి గాయాలైన సంఘటన మండలంలోని ముండ్లపాడు రోడ్డు మిట్టమీదిపల్లె గ్రామ సమీపంలో ఆదివారం జరిగింది. వేములపాడుకు చెందిన రామలింగారెడ్డి బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రామలింగారెడ్డికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం 108 సిబ్బంది గిద్దలూరు తరలించారు.

300 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కురిచేడు: ఉన్నం చారిటబుల్ ట్రస్టు, శంకర నేత్రాలయం సంయుక్తంగా నిర్వహించిన వైద్య శిబిరంలో 300 మంది రోగులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో 105 మంది రోగులకు కంటి శుక్లాలకు సంబంధించి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించి వారిని తీసుకెళ్లి చికిత్సలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఎస్. బ్రహ్మానంద రెడ్డి

రాచర్ల: మండల కేంద్రమైన రాచర్లలోని విద్వాన్ స్కూల్‌లో గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి హాస్పిటల్ అధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. 750 మందికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ వై.సౌమ్యా రెడ్డి కంటి పరీక్షలు నిర్వహించారు. స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ గాయత్రి, గుండె వైద్య నిపుణులు బి. నారాయణరెడ్డి, కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ రమణారెడ్డి, శస్త్ర చికిత్స వైద్య నిపుణులు సొంటం విష్ణుప్రసాద్ రెడ్డి, చిన్నిపిల్లల వైద్య నిపుణులు దూదేకుల దస్తగిరి, నరాల వైద్య నిపుణులు డాక్టర్.భరత్‌కుమార్ రెడ్డి, ఎమ్‌డీ డాక్టర్.శివకుమార్, విద్వాన్ విద్యాసంస్థల అధినేత పాండురంగారెడ్డి, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు షేక్.పల్నాటి మహబుబ్ పీరా, పఠాన్ జాఫ్రుల్లాఖాన్, పరదేశి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు 150 బస్తాల బియ్యం పంపిణీ



బియ్యం పంపిణీ చేస్తున్న ఎంఈఓ శ్రీనివాసరెడ్డి

పొదిలి: పేదలకు సాయం అందించడమే దైవ సేవ అని, అన్ని మతాలు ఇదే చెబుతాయని ఎంఈఓలు ఎం.శ్రీనివాసరెడ్డి, ఈవీ రంగయ్య పేర్కొన్నారు. ఆదివారం విశ్వనాథపురంలో హబీబుల్లా బేగ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు 150 బస్తాల బియ్యం, కేజీ చొప్పున చింతతొక్కు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓలు మాట్లాడుతూ.. సంపన్నులు చాలా మంది ఉంటారని, సాయం చేసే గుణం మాత్రం కొందరికే ఉంటుందన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు పేదలకు సాయం చేయడం అభినందనీయమన్నారు. సంస్థ చైర్మన్ కరీముల్లా బేగ్‌ను అభినందించారు. ముందుగా నూర్ మజీద్ ఇమామ్ రబ్బానీ మౌలానా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన చేశారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి గురుస్వామి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్‌హై, బార్ అసోసియేషన్ కార్యదర్శి షబ్బీర్, విశ్రాంత ఉద్యోగులు మూసా జాని, నాసర్ అహ్మద్, ఇన్ఫోటెక్ కంప్యూటర్ నిర్వాహకులు జిలానీ, సీఆర్పీ శ్రీనివాసకుమార్, ఉపాధ్యాయుడు జిలానీ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా సీతారామ కల్యాణం



ప్రత్యేక అలంకరణలో సీతారాములు

కొనకనమిట్ల: కొనకనమిట్ల, చినమనగుండం గ్రామాల్లోని పట్టాభిరామ స్వామి ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కల్యాణ ఉభయదాతలుగా పలువురు దంపతులు వ్యవహరించారు. ముందుగా వేదపండితులు శేఖరశర్మ సీతారాములకు అర్చనలు, అభిషేకాలు నిర్వహించి కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు పానకం, వడపప్పు పంచిపెట్టారు. కల్యాణం సందర్భంగా అన్నదాన కార్యక్రమం, సీతారాముల పట్టాభిషేక ఉత్సవం నిర్వహించారు.

పేదల మనసులో జగన్‌కు సుస్థిర స్థానం

మార్కాపురం: దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్ పేదల మనసులో సుస్థిర స్థానం పొందారని వైఎస్సార్ సీపీ నేతలు పేర్కొన్నారు. ఆదివారం మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని, గత టీడీపీకి ప్రభుత్వానికి నేటికీ ఉన్న తేడాను వివరించారు. యజమానుల అనుమతితో ఇంటి గుమ్మాలకు వైఎస్ జగన్ చిత్రంతో కూడిన స్టిక్కర్లు అంటించారు.

■ మార్కాపురం 16వ వార్డులో కౌన్సిలర్ దారి వేముల హర్షిత బాబి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వార్డు పరిధిలోని హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి, వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎ.కృష్ణయ్య గౌడ్, గోపి, రంగయ్య, బుర్రి చిన్నవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

■ పొదిలి రూరల్: మండలంలోని కంభాలపాడులో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ లబ్ధిని వివరించి ప్రజాభిప్రాయం సేకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిగొర్ల శ్రీనివాసరావు, తల్లపురెడ్డి వెంకట నారాయణరెడ్డి, బసిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గృహసారదులు, వలంటీర్లు పాల్గొన్నారు.

■ తర్లుపాడు: మండలంలోని చెన్నారెడ్డిపల్లిలో సొసైటీ అధ్యక్షుడు కె.సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో, పోతలపాడులో సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, సచివాలయం కన్వీనర్ బొర్రారెడ్డి ఆధ్వర్యంలో, మీర్జాపేటలో ఎంపీటీసీ పార్వతి రమేష్‌రెడ్డి, సర్పంచ్ కాశయ్య ఆధ్వర్యంలో స్థానిక నేతలు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పాలన గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.



కంభాలపాడులో స్టిక్కర్లు పంపిణీ చేస్తున్న నాయకులు

■ కొనకనమిట్ల: అర్హతే ప్రామాణికంగా ఇంటింటా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ మాత్రమేనని ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు పేర్కొన్నారు. మండలంలోని పాతపాడు, పెదారికట్ల గ్రామాలలో ఆదివారం 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సర్పంచ్ దొంతిరెడ్డి జయమ్మ చినరామిరెడ్డి, దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు నుసుం బాచంద్రుడు, గ్రామ పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి పెదరామిరెడ్డి, మద్దూరి కొండారెడ్డి, సచివాలయ కన్వీనర్లు కుందురు కాశిరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, గృహసారథులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్నారని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నారని మండల పార్టీ అధ్యక్షుడు కె.ఓబుల్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా అన్నారు. ఆదివారం పట్టణంలోని పలుప్రాంతాల్లో వారు పర్యటించి జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆ ఇంటి యజమాని అనుమతితో ఇళ్లకు, వారిఫోన్‌లకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటించారు. సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

జగనన్నే మా నమ్మకం

దొనకొండ: జగనన్నే మా నమ్మకమని, జగనన్నతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అమలు జరుగుతోందని మండల సచివాలయాల కన్వీనర్ గుంటు పోలయ్య అన్నారు. మండలంలోని కొచ్చెర్లకోట పంచాయతీ పరిధి పలు గ్రామాల్లో వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, ఆరవల్లిపాడు గ్రామాల్లో ఆయా సచివాలయాల కన్వీనర్లు మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగనన్నా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. గృహ సారథులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజలు మాట్లాడిన మాటలు నమోదు చేసుకున్నారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరుతూ ఇళ్ళకు స్టిక్కర్లు అంటించారు.



చెన్నారెడ్డిపల్లెలో స్టిక్కర్ అందిస్తున్న నాయకులు



పాతపాడులో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న నాయకులు



యర్రగొండపాలెం: సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న నాయకులు



మార్కాపురంలో ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న బాబి



జగనన్న సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న వలంటీర్లు

గుంటి గంగా భవానికి విశేష పూజలు



సరస్వతిదేవి అలంకరణలో కోటా సత్యమాంబదేవి



ప్రత్యేక అలంకారంలో పోలేరమ్మతల్లి



అలంకరించిన గుంటి గంగా భవాని అమ్మవారు



చట్లమిట్లలో ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు విజయలక్ష్మి, ప్రకాశరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు ఐదు చీరలు బహూకరించారు. ఆలయానికి రూ. 11,733 ఆదాయం వచ్చినట్లు ఆర్‌ఏ శ్రీనివాసరావు తెలిపారు. సౌకర్యాలను ఆలయ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, ఈఓ భాస్కర్ రెడ్డి, ఆలయ అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

కోటా సత్యమాంబ దేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్లు కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోట సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమ పూజలు, అఖండ హారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

పెద్దారవీడు: మండలంలో చట్లమిట్ల గ్రామంలో షిరిడీ సాయిబాబా మందిరంలో 15వ వార్షికోత్సవం సందర్భంగా సాయిబాబాకు భక్తిశ్రద్ధలతో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు గణపతి పూజ, ప్రాతఃకాల పూజలు, పుణ్యాహ వాచనము, ప్రధాన కలశ స్థాపన, జప హోమాదులు, క్షీరాభిషేకం, సహస్రనామ పుష్పార్చనలు, మంత్ర పుష్పం, హారతి, తదితర పూజలు నిర్వహించారు. బాబాకు పట్టు వస్త్రాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని, కాయకర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం పల్లకీలో సాయిబాబా విగ్రహానికి గ్రామోత్సవం నిర్వహించారు.

కొత్తపాలెం పోలేరమ్మకు పొంగళ్లు

కొత్తపాలెం (తాళ్లూరు): ప్రసిద్ధి చెందిన కొత్తపాలెం పోలేరమ్మకు ఆదివారం పొంగళ్లు పెట్టి నైవేద్యాలు సమర్పించారు. పోలేరమ్మ దేవస్థానం జీర్ణోద్ధరణ జరిగి తొమ్మిది సంవత్సరాలు కాగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా గ్రామస్తులు ఐకమత్యంగా పొంగళ్లు చెల్లిస్తున్నారు. పాలేరమ్మ, పోతురాజు విగ్రహాల వద్ద, అమ్మవారికి పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు కురిపించి పశుపక్షాదులు చల్లగా చూడాలని వేడుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా గ్రామోత్సవం పాల్గొన్నారు.

పోలేరమ్మతల్లికి ప్రత్యేక పూజలు

మార్కాపురం టౌన్: పట్టణ శివారులోని అల్లూరి పోలేరమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ఆలయ అర్చకుడు వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన, అభిషేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలోని పుట్టకు, నాగశిలలకు భక్తులు పూజలు నిర్వహించారు. పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది శ్రీధర్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.



కొత్తపాలెం: పొంగళ్లు చెల్లించటానికి తరలివెళుతున్న మహిళలు

గ్యాస్ ప్రమాదాలపై అవగాహన ఉండాలి



ఫైర్ అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



యర్రగొండపాలెం: గ్యాస్ సిలిండర్‌కు అంటుకున్న మంటలను ఆర్పుతున్న సిబ్బంది

దర్శి: గ్యాస్ ఫైర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఫైర్ కేంద్రాధికారి సీహెచ్ జాలయ్య అన్నారు. పట్టణంలోని టీచర్స్ కాలనీలోని అమృత సాయి, సాయికిరణ్ అపార్ట్‌మెంట్‌లో గ్యాస్ ఫైర్‌పై అవగాహన కార్యక్రమం ఆదివారం జరిగింది. జాలయ్య మాట్లాడుతూ వేసవిలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉన్నందున అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. డెమో నిర్వహించి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

యర్రగొండపాలెం: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్రాధికారి బి.హరీష్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక ఎన్‌జీవోస్ కాలనీలో ఆయన ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన పరిచారు. గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు ఎగసిపడుతున్న సమయంలో ఎటువంటి ఆందోళన చెందకుండా వెంటనే ఆ మంటలు ఆర్పేందుకు ప్రయత్నించాలని, లేని పక్షంలో వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని ఆయన సూచించారు. గ్యాస్ సిలిండర్ నుంచి వచ్చే మంటలను ఆర్పే విధానంపై డెమో ద్వారా మహిళలకు అవగాహన పరిచారు. సిబ్బంది కాశీవిశ్వనాథం, వెంకటేశ్వర్లు, రవిబాబు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నుంచి రక్షణ

మార్కాపురం: వేసవిలో అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తతే రక్షణ అని మార్కాపురం ఫైర్ ఆఫీసర్ సీహెచ్ వెంకట్రావు పేర్కొన్నారు. అగ్నిమాపక నివారణ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆయన పట్టణంలోని బృందావనం, చందమామ అపార్ట్‌మెంట్స్‌లో అవగాహన కల్పించారు. గ్యాస్ వినియోగించేటప్పుడు నిర్లక్ష్యంగా ఉండవద్దని చెప్పారు. తడి చేతితో మిక్సీలు, గ్రైండర్లు, హీటర్లు ఆన్ చేయడం, స్విచ్‌లు వేయడం వల్ల ప్రమాదాలు ఎలా సంభవిస్తాయో వివరించారు. వంటింట్లో ప్రతి క్షణం జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అగ్నిమాపకశాఖ అధికారి ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని నంది అపార్ట్‌మెంట్ ఆవరణలో ఆదివారం అక్కడి మహిళలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. గ్యాస్ సిలిండర్‌పై వంట వండే సమయంలో జాగ్రత్తలు వహించాలన్నారు.

కంభంలో..

అగ్ని వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కొత్తపల్లె అపార్ట్‌మెంట్, సాయిరామ్ రైస్ మిల్లు ఆవరణలలో అగ్నిమాపక శాఖ అధికారి డి.పి.చౌదరి ఆధ్వర్యంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ వారి అనుమతుల ప్రకారం సినిమా థియేటర్లు, వైద్యశాలలు, కళాశాలలు, పెట్రోల్ బంకులు, స్టోరేజి గోదాములు, వంటి పెద్ద పెద్ద భవంతులు నిర్మించాలని కోరారు.



అగ్నిప్రమాదాల నివారణపై కరపత్రాలు అందిస్తున్న వెంకట్రావు

రంజాన్ మాసం పవిత్రమైనది



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

● ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: మత సామరస్యానికి, భక్తి భావానికి ప్రతీకగా నిలిచే పరమ పవిత్ర మాసం రంజాన్ అని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి పొదిలి సమీపంలోని ఉల్ ఉలూమ్ బీయిడీ కాలేజీలో ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లింలకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో ముస్లింలు దైవాన్ని స్మరిస్తూ, దానధర్మాలు చేస్తూ ఎంతో నిష్ఠగా ఉంటారన్నారు. నెల రోజులపాటు కఠోర దీక్ష ఆచరించే ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం పుణ్య ఫలమన్నారు. ముస్లింలు ఆనందంగా రంజాన్ పండుగ నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు షంషీర్‌అలీబేగ్, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ జి.శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కె.నరసింహారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షుడు కొత్తపులి బ్రహ్మారెడ్డి, గూడూరి వినోద్, జేసీఎస్ అధ్యక్షుడు పేరం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు కె.సుబ్బారావు, ఉలవా గోపి, గిరిబాబురెడ్డి, అంబవరపు నారాయణరెడ్డి, ఫిరోజ్, ముల్లా హసన్‌వలి, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు రంజాన్ కానుక



వృద్ధులకు బియ్యం, కిరాణా సరుకులు అందజేస్తున్న మజునుషా

కురిచేడు: ముస్లింల పవిత్ర పర్వదినం రంజాన్ సందర్భంగా స్థానిక యూనియన్ బ్యాంకులో పనిచేసే మజునుషా వృద్ధులకు నాలుగు మూటల బియ్యం, సరుకులు ఆదివారం అందజేశారు. తన మనుమడు అదీల్ పుట్టినరోజు కూడా కలిసి రావటంతో మజునుషా వృద్ధులకు బియ్యం, సరుకులు అందజేయాలని పడమరవీరాయపాలెం గ్రామంలోని వృద్ధాశ్రమానికి వెళ్లి అందజేశాడు.

గిద్దలూరు రూరల్: రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని ఎన్.ఎస్ ఇంటీరియర్ ప్లానర్ కార్యాలయంలో చిన్న మసీదు యూత్ ఆధ్వర్యంలో ఆదివారం పేద ముస్లిం మహిళలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్లానర్ నిర్వాహకులు ఖాజా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేదలకు నిత్యావసరాలను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. పి.వై.ఖాన్, దావుద్‌ఖాన్, అమీర్‌ఖాన్, రియాజ్, సోను, మునఫ్, శికుర్ తదితరులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలు విడనాడాలి

ముండ్లమూరు (దర్శి టౌన్): ప్రజలు మూఢ నమ్మకాలను విడనాడి సాంకేతిక పట్ల అవగాహన పెంచుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి. వీరాంజనేయులు అన్నారు. ముండ్లమూరు మండలంలో శంకరాపురం గ్రామంలో అభ్యుదయ స్టడీ సర్కిల్, జనవిజ్ఞాన వేదిక, యూటీఎఫ్ సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు చిన నాటి నుంచే సాంకేతికతపై పట్టు సాధించాలని మూఢ నమ్మకాలను విడనాలని వక్తలు కోరారు. జిల్లా జేవీవీ అధ్యక్షుడు క్రిష్టారావు, అద్దంకి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు త్రిమూర్తులు, ముండ్లమూరు మండల యూటీఎఫ్ నాయకులు కోటేశ్వరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం. ఉత్తరాయణం చైత్ర మాసం శతభిషం నక్షత్రం ద్వాదశి తిథి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర ఆదివారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం.

మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.



అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న రమేష్

మార్కాపురం: మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం భోజన పథకం కార్మికుల జిల్లా నాలుగో మహాసభ స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురునాథం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనీస వేతనంతోపాటు ప్రమాదంలో మరణించిన వర్కర్లకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, మెను చార్జీలు పెంచాలని కోరారు. మరణించిన కార్మికులకు మట్టి ఖర్చులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి.బాలనాగయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రఫీ, ఉపాధ్యక్షుడు రూబెన్, సుబ్బాలక్ష్మి, మాణిక్యమ్మ, స్వాతి, బాలనాగమ్మ తదితరులు పాల్గొని మాట్లాడారు.